జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 7 | మార్చి | 2025 ◆ పేజీలు : 4

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను
# పకడ్బందీగా పరిశీలించాలి


జిల్లా కలెక్టర్
జితేష్ వి. పాటిల్



2 లో...



● అనుమతులు లేకుండా కొనసాగుతున్న వైనం? ● బంగారం తనఖా పెట్టిన గడువు దాటితే ఇబ్బందులే ● ముక్కు పిండి మరి అక్రమ వసూళ్లు? ● డబ్బులు ఉన్నా కానీ బంగారం ఇవ్వకుండా వేధింపులే ● అధికారులు దృష్టి సారిస్తే బహిర్గతం కానున్న మరెన్నో నిజాలు!



## జోరుగా...
# మనీ లాండరింగ్ దందా..!

రూ .కోట్లు ఉంటే చాలు అడ్డగోలు వ్యాపారాలకు తెర లేపుతున్నారు. సమాజంలో ఆర్థిక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి ప్రజలు అప్పల ఊబిలో చిక్కుకుంటున్నారు. పిల్లల చదువులు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. మాటపై నమ్మకంతో కొందరు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నప్పటికీ మరికొందరు మనీ లాండరింగ్ పేరుతో బంగారం విలువైన దస్త్రాలను తాకట్టుపెట్టి రుణం పొందుతున్నారు. బంగారం తనఖా పెట్టే సమయంలో మనీలాండరింగ్ పాల్పడుతున్నవారు ఇష్టానుసారంగా అవసరాలను అనువుగా చేసుకుని భారీ మొత్తంలో తనఖా పెట్టుకొని పావు వంతు కూడా డబ్బులు కూడా ఇవ్వడం లేదనేది సత్యం.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజ్



2 లో...

### శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం ఏర్పాట్లు
## పకడ్బందీగా నిర్వహించాలి

-అప్పగించిన పనులు అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి.

-సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



2 లో...

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిథి, మార్చి06, ప్రజాజ్యోతి :*

ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి పెండింగ్ దరఖాస్తులపైన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జెడ్పి సీఈవో నాగలక్ష్మి , పిడి హౌసింగ్ శంకర్, ఆర్డీవో, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని, వచ్చిన దరఖాస్తులను మూడు జాబితాలుగా ఎల్ –1 ఎల్ –2,ఎల్ –3 గా విభజించాలని ఆదేశించారు. పేదల్లో అత్యంత పేదలకు, దివ్యాంగులు, ఏ ఆధారం లేని వారికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్కు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు . మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని అయన అన్నారు. ప్రజల ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. తక్కువ సంఖ్యలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి మాడ్యూల్ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ స్థాయిల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారం రోజుల్లో ధరణి మాడ్యూల్లో పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజ్



*బూర్గంపహాడ్, మార్చి 06 (ప్రజాజ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజేష్,నాగబిక్షం,హెడ్ కానిస్టేబుల్ స్వామి,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జోరుగా మనీ లాండరింగ్ దందా!

*ఇల్లందు, మార్చి 6, ప్రజాజ్యోతి :*

రూ .కోట్లు ఉంటే చాలు అడ్డగోలు వ్యాపారాలకు తెర లేపుతున్నారు. సమాజంలో ఆర్థిక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి ప్రజలు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. పిల్లల చదువులు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. మాటపై నమ్మకంతో కొందరు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నప్పటికీ మరికొందరు మనీ లాండరింగ్ పేరుతో బంగారం విలువైన దస్త్రాలను తాకట్టుపెట్టి రుణం పొందుతున్నారు. బంగారం తనఖా పెట్టే సమయంలో మనీలాండరింగ్ పాల్పడుతున్నవారు ఇష్టానుసారంగా అవసరాలను అనువుగా చేసుకుని భారీ మొత్తంలో తనఖా పెట్టుకొని పావు వంతు కూడా డబ్బులు కూడా ఇవ్వడం లేదనేది సత్యం. ఇచ్చిన మొత్తానికి వడ్డీ రూపేనా నెలల వారిగా నిర్దేశించిన సమయంలో మొత్తాన్ని చెల్లించిన పక్షంలో బంగారాన్ని స్వాహా చేస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినబడుతున్నాయి. వడ్డీ ఇచ్చే సమయాన్ని మించితే చక్ర వడ్డీలు వేస్తూ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఏదైనా వ్యాపారం చేయాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇల్లందులో మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి జోరుగా మనీ లాండరింగ్ దందా కొనసాగుతుంది. అసలు వీరికి ఎలాంటి అనుమతులు లేకున్నా అడిగే వారెవ్వరూ లేరనే ధీమాలో ఈ చీకటి దందాకు తెరలేపినట్లు స్పష్టమవుతుంది. నిబంధన ప్రకారం మనీ లాండరింగ్ వ్యాపారం చేయాలంటే పోస్ట్ ఆఫీస్ లో కొంత నగదు డిపాజిట్ చేసి ఆదాయపు పన్ను శాఖకు చెల్లించే రిటర్న్స్ ను జత చేసి ఆధార్, పాన్ కార్డుతో పాటు సదరు వ్యక్తికి సంబంధించిన బ్యాంక్ స్టేట్ మెంట్ తో కలిపి మీసేవా కేంద్రంలోనైనా నేరుగానైన తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుంది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా రెవిన్యూ కార్యాలయానికి సదరు వ్యక్తి సమర్పించిన పత్రాలు పంపుతారు. అక్కడి అధికారులు పరిశీలించి ప్రభుత్వ నిబంధన ప్రకారం మని లాండరింగ్ లైసెన్స్ మంజూరు చేయడం జరుగుతుంది. కానీ ఇల్లందులో మాత్రం ఇవేమీ లేకుండానే దర్జాగా మనీ లాండరింగ్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఇవ్వాల్సిన దాని కంటే చాలా తక్కువ డబ్బులు ఇస్తున్నట్లు పక్కా సమాచారం. అంతేకాకుండా బంగారాన్ని తనఖా పెట్టే సమయంలో అధికంగా తరుగు తీయడమే కాకుండా ఎన్ని ఇన్ని నెలల్లో తిరిగి బంగారాన్ని తీసుకెళ్లాలని షరతులు విధించడంతో వేరే ప్రత్యామ్నాయ మార్గం లేక అంగీకరించడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. నెల నెల సక్రమంగా వడ్డీ చెల్లించని పక్షంలో అధిక వడ్డీలు వేస్తూ ఇష్టానుసారంగా డబ్బులు బంగారాన్ని దండుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఏదో ఒకరికి మనీ ల్యాండరింగ్ లైసెన్స్ ఉన్న యజమాని పేరు చెప్పి కొంతమంది ఈ చీకటి దందాకు తెరలేపారు. ఆర్థికంగా ఉన్న చాలామంది మనీ లాండరింగ్ దందాకు శ్రీకారం చుట్టారనేది వాస్తవం. సదరు వ్యక్తులు డబ్బులు అవసరం ఉండి తనఖా పెట్టిన బంగారం గడువు ముగిసిన తర్వాత డబ్బులు ఉన్నా కానీ తిరిగి ఇచ్చేందుకు సైతం వేధింపులకు గురిచేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లందులో కొనసాగుతున్న ఈ మనీ లాండరింగ్ దందాపై సంబందిత అధికారులు దృష్టిసారిస్తే మరెన్నో నిజాలు బహిర్గతం కానున్నాయి. ఇలా నిబంధనలకు తుంగలో తొక్కి మనీ లాండరింగ్ దందా కొనసాగిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### లైసెన్సులు లేని వారే అధికం..

ఇల్లందు పట్టణం ఆంబజార్ లో మనీ లాండరింగ్ దందా విచ్చలవిడిగా కొనసాగుతుందనేది పక్కా సమాచారం. నిబంధనలు విరుద్ధంగా ఓ వ్యక్తి ఏకంగా రూ. కోట్లను మనీ ల్యాండరింగ్ చేస్తున్నట్లు సమాచారం. మరి ఇలాంటివి ఇంకా పాల్పడుతున్న వారికి సంబంధించి అధికారులు నిఘా ఏర్పాటు చేసి విచారిస్తే గుట్టు రట్టు అవుతుందని పలువురు బాధితులు వాపోతున్నారు. వాస్తవానికి మనీ లాండరింగ్ లైసెన్స్ కేవలం ఒక సంవత్సరం మాత్రమే గడువు ఉంటుంది. ఆ లైసెన్స్ గడువు తీరిన తర్వాత సదరు వ్యక్తి మరలా దాన్ని రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందనీ తెలుస్తుంది. సుమారుగా 3 సంవత్సరాల నుంచి మనీ లాండరింగ్ కు సంబంధించిన ఎలాంటి కొత్త లైసెన్స్ గాని, రెన్యువల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న దాఖలాలు లేవు అనేది పక్కా సమాచారం. ఇలా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరు ఏమి చేయరనే అనే ధీమాలో ఈ మనీ లాండరింగ్ చీకటి దందాకు తరలిపోయినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఇల్లందులో జరుగుతున్న అక్రమ మనీ లాండరింగ్ దందాపై, మరీ ముఖ్యంగా ఓ వ్యక్తి ఏకంగా రూ. కోట్లలో నడిపిస్తున్న ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారులు నిఘా ఏర్పాటు చేసి అవసరాలను ఆసరాగా చేసుకోని అధిక మొత్తంలో వడ్డీలను దండుకుంటూ, వారు సమయానికి వడ్డీ, అసలు చెల్లించని పక్షంలో ఆ బంగారాన్ని వారి సొంతం చేసుకుంటున్న మనీలాండరింగ్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి





*భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి ):*

ఏప్రిల్ నెలలో జరగనున్న శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లు పకడ్బంధీగా నిర్వహించాలని, ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయొద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ , డీఆర్డీఏ విద్యాచందన, ఆలయ ఈవో రమాదేవిలతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యాచరణపై మాట్లాడుతూ ముక్కోటి, ఏరు ఫెస్టివల్ విజయవంతంగా ఎలా నిర్వహించారో ఈ ఉత్సవాలను కూడా ఆదే రీతిన విజయవంతం చేసేందుకు అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. మహోత్సవాలకు నెలరోజుల సమయం ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎవరికి అప్పగించిన పనులు వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. కల్యాణం వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీగా బారికేడ్లు ఏర్పాటు చేసి సెక్టార్ల వారీగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఆన్లైన్ ద్వారా 75శాతం టికెట్లు కేటాయించాలని, 25 శాతం మ్యానువల్ గా అందుబాటులో ఉండాలని దేవస్థానం ఈవోకు సూచించారు. లాడ్జీలు బుక్ చేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని, అవసరమైతే పోలీసు సహకారం తీసుకోవాలని, సెక్టార్లలో బారికేడ్ల నిర్వహణ పోలీసుశాఖ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని బారికేడ్లు పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు. మహోత్సవాల నేపథ్యంలో భద్రాచలం పట్టణం అపరిశుభ్రంగా లేకుండా పరిశుభ్రత కోసం సిబ్బందిని నియమించాలని, విధుల్లో ఉండే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు జారీచేయాలని, భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఈనెల 31లోగా పూర్తయ్యేలా చూడాలని, మంచినీటి సరఫరా విషయంలో సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధాన ప్రాంతాల్లో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. మిథిలా స్టేడియం పరిసరాల్లో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాహన పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రధానంగా అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు, ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రెస్క్యూటీమ్లు ను అందుబాటులో ఉంచుకోవాలని, నాటుపడవలు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరిలో ప్రమాదహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి లోతుకు భక్తులు వెళ్లకుండా మైక్ అనౌన్స్మెంట్ ను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఉండాలని, పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్యసేవలు అందించేలా 20 బెడ్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ఐసీయూ వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని 108 అంబులెన్స్ తో పాటు సరిపడా మందులు, సీపీఆర్ చేసేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి అప్పగించిన పనులు బాధ్యతతో చేయాలని, విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. ఆనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకున. అధికారుల సమక్షంలో కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం, కొత్తగూడెం అర్డీవోలు దామోదర్ రావు, మధుసూదన్, వివిధశాఖల అధికారులు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు





**ఇల్లందు, మార్చి 6, ప్రజాజ్యోతి:**
బాలికలు చదువుకుంటేనే వారికి ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సమితి చైర్ పర్సన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నేనే తర్వాతనే వివాహాలు చేసుకోవాలని సూచించారు. గతంలో చిన్న వయసులోనే వివాహాలు జరిగేవని, ప్రస్తుత కాలంలో అలాంటివి దాదాపుగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. బాలికలు చదువుపై శ్రద్ధ వహిస్తేనే జీవితం సంతోషంగా ఉంటుందన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ ను తనిఖీ చేసి, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా విద్యుత్ వృధా

### ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్ లో నిర్లక్ష్యం

**టేకులపల్లి, మార్చి 06, ప్రజాజ్యోతి :**
టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో యదేచ్ఛగా విద్యుత్ వృధా చేస్తున్నట్టు ఇటీవల వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో కేవలం రాత్రిపూట మాత్రమే వెలగాల్సిన లైట్లు పగలు కూడా వెలుగు తున్నాయి. హెచ్ఎం , డిప్యూటీ వార్డెన్ ల నిర్లక్ష్యం పట్టింపు లేకపోవడం వల్ల విద్యుత్తు వృధా అవుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. ఆవరణలో తరగతి గదుల్లో ,వరండాల్లో నిత్యం 24 గంటలపాటు లైట్లు వెలుగుతున్న హెచ్ఎం , డిప్యూటీ వార్డెన్ లకు కనిపించకపో



వడం విడ్డూరంగా ఉంది.పొదుపుల గురించి విద్యార్థులకు బోధించాల్సిన బాధ్యత గల ఉపాధ్యాయులు ఇలా విద్యుత్తును వృధా చేయడం ఏమిటని ప్రజలు ఆపోతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్



**టేకులపల్లి, మార్చి 06, ప్రజాజ్యోతి :**
టేకులపల్లి మండలంలో తావుర్యతండా ప్రీమియర్ లీగ్ సీసన్-1 క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా హాజరై టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, చిట్టిబాబు, బానోత్ రవి,సుభాష్ చంద్ర బోస్, తేజవత్ మంగీలాల్, రమేష్, భూక్యా రమేష్, టి. సురేష్, దేవా, ఉమేష్, బీముడు, ప్రసాద్, రాముడు, బాలు, బాబు, గాంధీ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్ పై ఎన్ఫోర్మెంట్ విచారణ జరపాలి

### మద్యం అధిక ధరలపై చర్యలు చేపట్టాలి - సేవాలాల్ సేన



**టేకులపల్లి, మార్చి06, ప్రజాజ్యోతి :**
టేకులపల్లి మండలం సేవాలాల్ సేన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ మద్యం సిండికేట్ పై విమర్శలు చేశారు. మద్యం బాటిలను అమాయకమైన ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్నారని వారు ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు సిండికేట్ వ్యాపారులకు అనుమతి ఇచ్చారా, లేక అమ్ముడు పోయారా? అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. బెల్టు షాపు మండలంలో పెరగడం వల్ల గిరిజనలు మద్యానికి బానిస అవుతున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి

**భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి)**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని ఖమ్మం జిల్లా జడ్జి రాజగోపాల్ కుటుంబసమేతంగా గురువారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ధ్వజస్తంభం, గర్భగుడిలో ఆయన పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీ అభయాంజనేయస్వామి వార్లను దర్శించి పూజలు చేయగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివనాయక్, ఆలయ ఈవో రమాదేవి,



అధికారులు. అర్చకులు పాల్గొన్నారు.

# బీసీ బాలుర వసతిగృహం తనిఖీ చేసిన కలెక్టర్



**భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):**
భద్రాచలంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. వసతిగృహంలో గదులు, మరుగుదొడ్లు, బట్టలు ఎండబెట్టే స్థలాన్ని పరిశీలించారు. వసతిగృహంలో గదుల తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లకు తలుపులు, ప్రధాన గేటు సరిగా లేకపోవడాన్ని గమనించి వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతిగృహంలో డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి నివేదికలు పంపాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరను ఆదేశించారు వసతిగృహంలో పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజూ మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా.. లేదా అని ఆరాతీశారు. బియ్యం శుభ్రం చేసి నాణ్యమైన భోజనం అందించాలని, వసతిగృహ సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందిస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో బీసీ సంక్షేమాధికారి ఇందిర, వసతిగృహం సిబ్బంది ఉన్నారు.

# రూ.1.50కోట్లతో 28 ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు



**భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి ):**
భద్రాచలం పట్టణంలోని పలు కాలనీల్లో రూ.1.50కోట్లతో 28 నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి కరెంటు సమస్యకు చెక్ పెట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. పట్టణంలోని కొన్ని కాలనీల్లో వేసవి వస్తే కరెంటు సమస్యలు తలెత్తే పరిస్థితి ఉండటంతో ట్రాన్స్కో ఎస్ఈ దామోదర్, డీఈ జీవన్ కుమార్, ఏఈ రాజారావులు 28 కొత్త ట్రాన్స్ ఫార్మర్లను సిద్ధం చేసి ఆయా కాలనీల్లో సిబ్బందిచే అమర్చుతున్నారు. దీంతో రాబోయే వేసవిలో పట్టణంలో ఎలాంటి కరెంటు సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్లు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మొక్కల నరికివేత అడ్డుకున్న గ్రీన్ భద్రాద్రి

**భద్రాచలం టౌన్,మార్చి 6 (ప్రజాజ్యోతి )**



పట్టణంలోని ఐటీడీఏ రోడ్లో ఓ గృహ యజమాని ఇంట్లో గోదావరి వాటర్ వచ్చే పైపులైనుకు అడ్డం వస్తుందని పదేళ్ల క్రితం గ్రీన్ భద్రాది నాటిన చెట్లను నరకబోతుండగా గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షులు, హరితమిత్ర గోళ్ల భూపతిరావు అక్కడకు వెళ్లి సదరు గృహ యజమానిని అడ్డుకున్నారు. మొక్కల విశిష్టతను ఆయనకు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చి నరకకుండా నియంత్రించారు. చిన్న చిన్న కారణాలు చూపి చెట్లను నరకవద్దని, రోజురోజుకు పెరుగుతున్న వేసవితాపాన్ని తగ్గించేవి చెట్లేనని, వాటిని కాపాడుకుంటే మనతో పాటు భావితరాలు ఆరోగ్యంగా ఉంటాయని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



*భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుక్మిణి సమేత వేణుగోపాలుడికి తిరుకల్యాణోత్సవం



*భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):*

పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో రుక్మిణి సమేత వేణుగోపాలస్వామికి గురువారం తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు అభిషేకంతో ప్రారంభమై స్వామివారికి అలంకరణ, పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోకంగా అర్చకులు నిర్వహించడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై తిరుకల్యాణాన్ని కన్నులారా వీక్షించి పులకించిపోయారు రాత్రి 7.30 గంటలకు భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

*భద్రాచలం, మార్చి 6 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం పట్టణంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష గురువారం ప్రశాంతంగా ప్రారంభమైంది. జీజేసీలో 349, టీడబ్ల్యుఆరోజేసీలో 337, ఎల్ఎఫ్ కళాశాలలో 249, త్రివేణి కళాశాలలో 437 మంది పరీక్షలు రాయగా 29 మంది గైర్హాజరైనట్లు పరీక్షల అధికారి తెలిపారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దు

### అటవీ గ్రామాల సందర్శనలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్

*చర్ల, మార్చి 6 (ప్రజా జ్యోతి )*





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోనిబట్టిగూడెం,రామచంద్రాపురం గ్రామాల్లో , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో చర్ల పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ అధికారులతో కలిసి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ ఈ రోజు చర్ల మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బట్టిగూడెం,రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎవరూ సహకరించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.పరోక్షంగానైనా,ప్రత్యక్షంగానైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భా దినోత్సవానికి తరలిరండి

### – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ

*భద్రాచలం టౌన్, మార్చ్ 6(ప్రజాజ్యోతి ):*



భద్రాచలం పట్టణం లోని జనసేన పార్టీ నాయకులు బండి రాంప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జనసేన పార్టీ అవతరించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎన్నో అవమానాలు ఆటుపోట్లు ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయాయి కూడా ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా ప్రజల మధ్యన తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడినటువంటి కఠిన శ్రమ చేసిన పవన్ కళ్యాణ్ కష్టానికి రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఒక్కసారిగా జనసేన వైపు చూసే విధంగా పోటీ చేసిన 21 స్థానాల్లో పూర్తిగా విజయం సాధించి రికార్డ్ నెలకొల్పిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఐక్యమై జనసేనానికి తోడుగా నిలవాలని, అందరూ ఐక్యతతో భద్రాచలం నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురంలో జరగబోయే సభలు విజయవంతం చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడే వాళ్ళకి ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు వస్తాయని వ్యవస్థలో మార్పు రావాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అంకబాబు, బొడ్డు శివతేజ, బొడ్డు తరుణ్, తామరపల్లి కార్తికేయ, ముదిగొండ సాయి తేజ, గోవిందు వెంకటేశ్వరరావు, ఆకుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం జడ్జి వినూత్న తీర్పు

*భద్రాచలం, మార్చి 6( ప్రజాజ్యోతి )*

భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం వివిధ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలకు వినూత్న తీర్పు ఇచ్చారు. పట్టణ పోలీస్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ల నుంచి కోడిపందాలు, పేకాట, డ్రంక్అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలకు జరిమానాతో పాటు కమ్యూనిటీ సర్వీస్లో భాగంగా ఎస్టీ బాలుడు వసతిగృహం, పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచిస్తూ వినూత్నంగా తీర్పును వెలువరించారు. జడ్జి ఆదేశాల మేరకు ముద్దాయిలు వసతిగృహం పరిసరాలు, వసతిగృహంలో తరగతిగదులను శుభ్రం చేశారు.